
మా సంక్రాంతి మణికానుక!
తానాడింది ఆటగా - పాడింది పాటగా
పనమాటయే వేవేలాలకు తెలుగుమేటగా
తిట్టుకవితలో తిట్టుగా వెలుగువారి అదృష్టరేఖగా
వెలసిన చిరకవి రాయని కమనీయ గాథ!
విడుదల: జనవరి 08 1976
బాలకృష్ణ నటించిన
రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి
వేములవాడ భీమకవి
కథ-స్క్రీన్‌ప్లే
యన్.టి.రామారావు బి.ఏ.
దర్శకత్వం
యోగానంద్



వేములవాడ భీమకవి

చిత్ర గీత మాలిక

చిత్రం	:	వేములవాడ భీమకవి (1976)
తారాగణం	:	నందమూరి తారక రామారావు, నందమూరి బాలకృష్ణ, షావుకారు జానకి, కైకాల సత్యనారాయణ, కాంతారావు, త్యాగరాజు, కె వి చలం, రావికొండల రావు, రాజనాల, కె కె శర్మ, విజయలలిత, హేమలత, గిరిజ
దర్శకత్వం	:	డి యోగానంద్
సంగీతం	:	పెండ్యాల నాగేశ్వరరావు
నిర్మాత	:	నందమూరి తారక రామారావు
విడుదల తేది	:	జనవరి 08 1976

విషయ సూచిక

అనుకుంటున్నానూ నేననుకుంటున్నానూ....

01.Anukuntunnanu Nenanukuntunnanu

01.అనుకుంటున్నానూ నేననుకుంటున్నానూ

Singers: P Suseela,Ramakrishna

గాయకులు: పి సుశీల,రామకృష్ణ

Lyrics: Kosaraju Raghavaiah

రచన: కొసరాజు రాఘవయ్య

Music Director: Pendyala Nageswararao

సంగీత దర్శకులు: పెండ్యాల నాగేశ్వరరావు

అనుకుంటున్నానూ నేననుకుంటున్నానూ....

అనుకుంటున్నానూ నేననుకుంటున్నానూ - స్వాతంత్ర్యమె నా జన్మ హక్కని, ప్రజా సేవయే పరమార్ధమనీ

ప్రజరాజ్య నిర్మాణం కోసం ప్రాణమొడ్డినా గౌరవమేనని . . అనుకుంటున్నానూ నేననుకుంటున్నానూ

ఆ ఆ ఆ ఆ ఆ హ ఆ ఆ ఆ ఆ ఆ

అనుకుంటున్నానూ నేను అనుకుంటున్నానూ . . అనుకుంటున్నానూ నేను అనుకుంటున్నానూ

నీవు లేనిదే నేను లేననీ - నీలోనే నేనున్నాననీ, మన ఇద్దరి గమ్యం ఒకటేననీ

ఈ జన్మకు అది మారదనీ . . అనుకుంటున్నానూ నేను అనుకుంటున్నానూ

శాంతి సౌఖ్యాలతో నా దేశం సుభిక్షంగ ఉండాలనీ - శాంతి సౌఖ్యాలతో నా దేశం సుభిక్షంగ ఉండాలనీ

నవ చైతన్యంతో ప్రతివాడూ మనిషిగా జీవించాలనీ . . అనుకుంటున్నానూ నేననుకుంటున్నానూ

ఏ ప్రొద్దు నీ కార్యదీక్షలో తోడు నీడనై ఉండాలని - నీవు పవిత్ర భారత పుత్రుడవై . . పవిత్ర భారత పుత్రుడవై

చరిత్ర సృష్టిస్తావనీ . . అనుకుంటున్నానూ నేను అనుకుంటున్నానూ

చందమామ నీతోటి పందెంవేసి మబ్బుల్లో దాగింది సిగ్గేసి

02.Chandamama Nee Thoti Pandem Vesi Mabbullo dagindi Siggesi

02.చందమామ నీతోటి పందెంవేసి మబ్బుల్లో దాగింది సిగ్గేసి

Singers: P Suseela

గాయకులు: పి సుశీల

Lyrics: Kosaraju Raghavaiah

రచన: కొసరాజు రాఘవయ్య

Music Director: Pendyala Nageswararao

సంగీత దర్శకులు: పెండ్యాల నాగేశ్వరరావు

చందమామ నీతోటి పందెంవేసి మబ్బుల్లో దాగింది సిగ్గేసి

చందమామ నీతోటి పందెం వేసి - మబ్బుల్లో దాగింది సిగ్గేసి . . నీలి మబ్బుల్లో దాగింది సిగ్గేసి

ఏయ్ . . చందమామ నీతోటి పందెం వేసి - మబ్బుల్లో దాగింది సిగ్గేసి . . నీలి మబ్బుల్లో దాగింది సిగ్గేసి

నీ కోరమీసంలో ఉన్నది రోషమంతా - నీ చూపులోనె ఉన్నది ఆవేశమంతా

నీ కోరమీసంలో ఉన్నది రోషమంతా - నీ చూపులోనె ఉన్నది ఆవేశమంతా

నీ కత్తి పదును మీదున్నది నిరుపేదల ఆశంతా - నీ కత్తి పదును మీదున్నది నిరుపేదల ఆశంతా

నీ గెలుపు కోరుకుంటున్నది దిక్కులేని జనమంతా

ఏయ్ . . చందమామ నీతోటి పందెం వేసి - మబ్బుల్లో దాగింది సిగ్గేసి . . నీలి మబ్బుల్లో దాగింది సిగ్గేసి

నీ సాహసమ్ముతో నాకు స్నేహమైనదీ - నీ త్యాగ దీక్షలో నాకు భాగమున్నదీ

నీ సాహసమ్ముతో నాకు స్నేహమైనదీ - నీ త్యాగ దీక్షలో నాకు భాగమున్నదీ

నీ దాననైనాను, నిను వదలిపోలేను - నీ దాననైనాను, నిను వదలిపోలేను

దాచనేల బ్రతుకె నీకె దారబోసినాను

చందమామ నీతోటి పందెం వేసి మబ్బుల్లో దాగింది సిగ్గేసి . . నీలి మబ్బుల్లో దాగింది సిగ్గేసి

చిలుకల కొలికినిరా నీ చేతిలో చిక్కానురా

03.Chilukala Kolikinira Nee Chethilo Chikkanura

03.చిలుకల కొలికినిరా నీ చేతిలో చిక్కానురా

Singers: P Suseela

గాయకులు: పి సుశీల

Lyrics: Kosaraju Raghavaiah

రచన: కొసరాజు రాఘవయ్య

Music Director: Pendyala Nageswararao

సంగీత దర్శకులు: పెండ్యాల నాగేశ్వరరావు

చిలుకల కొలికినిరా నీ చేతిలో చిక్కానురా

చిలకల కొలికినిరా - నీ చేతిలో చిక్కానురా

వలచానులేర పిలిచాను రార - నీ ఒళ్ళో వాలానురా

చిలకల కొలికినిరా - నీ చేతిలో చిక్కానురా

వలచానులేర పిలిచాను రార - నీ ఒళ్ళో వాలానురా . . చిలకల కొలికినిరా

అందెలు గజ్జెలు గలగల లాడగ - చిందు వేసి మురిపిస్తా

మాటలు ముద్దుల మూటలు గట్టగ - పాట పాడి మెప్పిస్తా

హా ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ

మాటలు ముద్దుల మూటలు గట్టగ - పాట పాడి మెప్పిస్తా

కులికిస్తా కవ్విస్తా . . కన్ను కన్ను కలిపేస్తా

చిలకల కొలికిని రా - నీ చేతిలో చిక్కాను రా

వలచానులేర పిలిచాను రార - నీ ఒళ్ళో వాలానురా . . చిలకల కొలికినిరా

చిలుకల కొలికినిరా నీ చేతిలో చిక్కానురా

తేనెలు ఊరే తీయని పెదవుల - రుచి చూపిస్తా రా రా

తేనెలు ఊరే తీయని పెదవుల - రుచి చూపిస్తా రా రా

హాయి హాయిగా నా కౌగిటిలో - గుమ్మెత్తిస్తాలేరా

చిరునవ్వుగార చెయ్యందుకోర - నా సరిజోడువు నీవేరా

చిలకల కొలికినిరా - నీ చేతిలో చిక్కానురా

వలచానులేర పిలిచాను రార - నీ ఒళ్ళో వాలానురా . . చిలకల కొలికినిరా

←

04.Eeshana Nenu Needana Girija Ramana

04.ఈశానా నేను నీదానా గిరిజా రమణా

Singers: S Janaki

గాయకులు: ఎస్ జానకి

Lyrics: Samudrala

రచన: సముద్రాల

Music Director: Pendyala Nageswararao

సంగీత దర్శకులు: పెండ్యాల నాగేశ్వరరావు

ఈశానా నేను నీదానా గిరిజా రమణా

ఈశానా నేను నీదానా . . ఈశానా నేను నీదానా

గిరిజా రమణా భవబంధ హరణా ఆ ఆ ఆ ఆ ఆ . . ఈశానా నేను నీదానా

బ్రతుకున వెలుగే మాసినదానా - నీవే గతి అని నమ్మినదానా

కరుణకు తగనా కైలాస సదనా ఆ ఆ ఆ ఆ ఆ

కరుణకు తగనా కైలాస సదనా - కాపాడరా కృపాధర నయనా . . ఈశానా నేను నీదానా

శివ శివ శివ యని నిను సేవించిన - చేసిన పాపము హరియింతువటా

శివ శివ శివ యని నిను సేవించిన - చేసిన పాపము హరియింతువటా

యే పాప ఫలమో ఈ పాడు రాతా . . .

యే పాప ఫలమో ఈ పాడు రాతా . . నొసటి కుంకుమ రాలినది

ఈశానా నేను నీదానా . . ఈశానా నేను నీదానా

జగదీశా పాహి పరమేశా కాపాడరావయ్యా

05.Jagadeesha Pahi Paramesha Kapadaravayya

05.జగదీశా పాహి పరమేశా కాపాడరావయ్యా

Singers: Ramesh

గాయకులు: రమేష్

Lyrics: Samudrala

రచన: సముద్రాల

Music Director: Pendyala Nageswararao

సంగీత దర్శకులు: పెండ్యాల నాగేశ్వరరావు

జగదీశా పాహి పరమేశా కాపాడరావయ్యా

జగదీశా పాహి పరమేశా - కాపాడరా తండ్రి భీమేశా ! దాక్షారామ భీమేశా . . జగదీశా పాహి పరమేశా

అండలేని వారికి కొండవు నీవందురే - దీన జనావన బిరుదమున్న తొలి దేవుడవు నీవందురే

ధర్మము కాదూ దయామయా . . రాయై ఉండుట దయమాలీ

వేలు చూపి నను గేలి చయ నీవేల పలకవు త్రిశూలీ

వేలు చూపి నను గేలి చయ నీవేల పలకవు త్రిశూలీ

జగదీశా పాహి పరమేశా - కాపాడరా తండ్రి భీమేశా . . దాక్షారామ భీమేశా

నా పుటకే తల్లికీ తలవంపులు కావాలా - నే నలుగురిలో తల ఎత్తుకు తిరగాలా చావాలా

నా తండ్రెవరో తెలియాలీ . . అది నువ్వే పలకాలీ

పలికక తప్పదు ఈ వేళా - పలుకరా దయాళా . . పలుకరా దయాళా . . దయాళా

సాంబ సదాశివ సాంబ స్వయంభో శంబో అక్షయ లింగ విబో

హర హర శంకర భయనాశంకర భక్తవ శంకర శుభంకరా

ఈశ మహీశ పరేశ గిరీశ దాక్షారామ భీమేశా . . దాక్షారామ భీమేశా . . దాక్షారామ భీమేశా

06.lera Lera Nidduralera Ori Thelugubidda

06.లేరా లేరా నిద్దురలేరా ఓరి తెలుగుబిడ్డా

Singers: P Suseela

గాయకులు: పి సుశీల

Lyrics: Kosaraju Raghavaiah

రచన: కొసరాజు రాఘవయ్య

Music Director: Pendyala Nageswararao

సంగీత దర్శకులు: పెండ్యాల నాగేశ్వరరావు

లేరా లేరా నిద్దురలేరా ఓరి తెలుగుబిడ్డా

లేరా లేరా నిద్దుర లేరా ఓరి తెలుగు బిడ్డా . . తందాన తాన

హోయ్ పౌరుషమ్ము గల పోతుగడ్డపై పుట్టినావు గదరా . . తందాన తాన

సౌర్య రసమును ఉగ్గుపాలతో త్రాగినావుగదరా . . తందాన తాన

బానిస బ్రతుకు బ్రతికేకంటే చావే మేలవునురా

లేరా లేరా నిద్దుర లేరా ఓరి తెలుగు బిడ్డా . . తందాన తాన

ఇంతకీ నీవనేదేంటి

అరెరె . . రాజనువాడు ఎవడురా - ఈ రాజ్యమెవడి సొమ్మురా

వాడిలాంటి రక్తమే నీదిరా - వాడి లాంటి మనిషివే నీవురా

పన్నులు శుంకాలు గుంజుటేమిటిరా జులుముతో జనాన్ని దోచుటేమిటిరా . . జులుముతో జనాన్ని దోచుటేమిటిరా

ఐశ్వర్యమును వాడు అనుభవించుటేమి కడుపుమాడి చచ్చు ఖర్మ నీకేమి

భళా నొయ్ భాయ్ తమ్ముడా సై మేళ్ భళానొయ్ తందానా

లేరా లేరా నిద్దుర లేరా ఓరి తెలుగు బిడ్డా . . తందాన తాన

లేరా లేరా నిద్దురలేరా ఓరి తెలుగుబిడ్డా

ఏదో పెట్టిపుట్టాడు లేవే ఈ జన్మలో పెత్తనం వెలగబెట్టడానికి . . చ చ నోర్మూయ్యవే సన్నాసి పీనుగా

అమ్మ కడుపునా వాడు పుట్టడా ఆకాశం నుండూడిపడ్డడా . . భళి ర భలిర భలి భళాభళి

అమ్మ కడుపునా వాడు పుట్టడా ఆకాశం నుండూడిపడ్డడా

బొడ్డున మాణిక్యముతో వాడు పుట్టలేదు గదరా . . పుట్టలేదు గదరా

అరెరె దేశమంటే మట్టిగడ్డయని అనుకుంటున్నాడా . . వాడు అనుకుంటున్నాడా

ఈ అధికారం శాశ్వతమనుకుని విర్రవీగుతాడా . . విర్రవీగుతాడా

భళాభళి తాం తకిటతక తరికిట తరికిట తా

లేరా లేరా నిద్దుర లేరా ఓరి తెలుగు బిడ్డా . . తందాన తాన తకిట జంతరి తా

ఆహా . . ఆ రాజు బూజు తరాజు ఇంక ఏం చేస్తున్నారే

పంచ పరమాణ్ణాలు మెక్కి - మత్తు తాగుళ్ళతో దిమ్మెక్కి . . అరెరె

ప్రజల నెత్తురు పిండు రాజాక్రముల మనం గద్దె మీదుంచడం తప్పురా . . ఔను గద్దె మీదుంచడం తప్పురా

అది దేశానికే ఎంతో ముప్పురా . . ఔ దేశానికే ఎంతో ముప్పురా

లేరా లేరా నిద్దురలేరా ఓరి తెలుగుబిడ్డా

అందరం అటుతిరిగి ఉమ్మివేశామంటే అందులో కొట్టుకుని పోడా

లేరా లేరా నిద్దుర లేరా ఓరి తెలుగు బిడ్డా . . తందాన తాన తకిట జంతరి తా

మాటలతో చంపక చెయ్యాల్సింది చెప్పు

రాజూ పేదా తేడాలన్నీ రద్దైపోవాలీ . . ఔనూ

ప్రజారాజ్యమే సుస్థిరమ్ముగా పాతుకుపోవాలీ

మనలో మనకున్న బేదాలూ . . సై - మచ్చరించు మత వైరాలూ . . సై

కుళ్ళు పెంచు కుల ద్వేషాలూ . . సై

అన్నీ సమసి పోవాలిరా మనమంతా ఒకటి కావాలిరా . . మనమంతా ఒకటి కావాలిరా

లేరా లేరా నిద్దుర లేరా ఓరి తెలుగు బిడ్డా . . తందానా తందాన దేవనందనానా

రాజు వెడలే సభకూ ! కళింగ గంగు యువరాజు

07.Raaju Vedalae Sabhakoo ! Kalinga Gangu Yuvaraaju

07.రాజు వెడలే సభకూ ! కళింగ గంగు యువరాజు

Singers: Madhavapeddi Thulasidas

గాయకులు: మాధవపెద్ది తులసీదాస్

Lyrics: Kosaraju Raghavaiah

రచన: కొసరాజు రాఘవయ్య

Music Director: Pendyala Nageswararao

సంగీత దర్శకులు: పెండ్యాల నాగేశ్వరరావు

రాజు వెడలే సభకూ ! కళింగ గంగు యువరాజు

రాజు వెడలే సభకూ ! కళింగ గంగు యువరాజు వెడలే సభకూ

తళ తళ మని ధాళ్కత్తులు మెరయగ . . కత్తులు మెరయగ

ధగ ధగ మని భుజకీర్తులు వెలయగ . . కీర్తులు వెలయగ

వీరాధివీర శూరాధిశూర జగదప్రచండ . . యువరాజు వెడలే సభకూ

ఇవ్విదమున సత్కథాక్రమము సాగుచుండగా

బాధలతో ఆక్రోశించే ప్రజా ప్రతినిధిగా ఒక పేదరాలు జవరాలు ముగ్దరాలూ

యువరాజు దర్శనార్థమై ఏతెంచు తెరంబెట్టిదనినా ఆ ఆ

నేనే వచ్చితి సభకూ తధిమి ధిమి తకిట . . నేనే వచ్చితి సభకూ

అరుణారుణ పద్మాయతాక్షినీ ఆ ఆ ఆ ఆ ఆ ఆ

అరుణారుణ పద్మాయతాక్షినీ - అలివేణిని ఆదీ స్వరూపిణిని

కార్మిక కర్షక శక్తినీ - నవ భారత నిర్మాతనూ

ప్రజా రక్షనకు దీక్ష వహించిన దీన భాందవిని . . నేనే నేనే నేనే వచ్చితి సభకూ

రాజు వెడలే సభకూ ! కళింగ గంగు యువరాజు

నీ తోడు నను నమ్మవే ఓ చెలియా జోడై నేనుందునే . . ఓ చెలియా తోడై నేనుందునే

ఓ చెలియా ఓ లలనా ఓ మగువా ఓ భామా

నీ తోడు నను నమ్మవే ఓ చెలియా జోడై నేనుందునే . . నీ తోడై నేనుందునే

మిన్నూ మన్నూ ఏకమైనాగాని - మింటి చుక్కలు నేల రాలినాగానీ

నీ అండగ నే నిలుస్తా నీ కోరిక నే తీరుస్తా - ఓ చెలియా ఓ లలనా ఓ మగువా ఓ భామా

నీ తోడు నను నమ్మవే ఓ చెలియా జోడై నేనుందునే . . నీ తోడై నేనుందునే

మేడి పట్టగలవా నాగటి సాలు గొట్టగలవా, హోరయ్యో . . మేడి పట్టగలవా నాగటి సాలు గొట్టగలవా

పైరు వేసి పండించి భార్యకూ కూడు పెట్టగలవా . . కూడు పెట్టగలవా

మేడి పట్టగలనే నాగటి సాలు గొట్టగలనే, ఓ లలనా . . మేడి పట్టగలనే నాగటి సాలు గొట్టగలనే

పండిన పంటను పదిమందికి నే పంచిపెట్టగలనే . . పంచిపెట్టగలనే

శోకమార్చగలవా తల్లుల బాధ తీర్చగలవా - నువ్వా శోకమార్చగలవా తల్లుల బాధ తీర్చగలవా

రాజు వెడలే సభకూ ! కళింగ గంగు యువరాజు

హింసలు పెట్టే ప్రజా ద్రోహులకు బుద్ధి చెప్పగలవా . . బుద్ధి చెప్పగలవా

శోకమార్చగలనే తల్లుల బాధ తీర్చగలనే - నేనూ శోకమార్చగలనే తల్లుల బాధ తీర్చగలనే

కత్తికి కండగ చీల్చి ద్రోహులకు బుద్ధి చెప్పగలనే . . పేదల బ్రతుకు మార్చగలనే

సాయ గంగును నేనేరా - మీ పాలిటి యముణ్ణి నేనేరా

సాయ గంగును నేనేరా - మీ పాలిటి యముణ్ణి నేనేరా

కన్నుల నిప్పులు కురిపిస్తా కాదన్న వాళ్ళను వధిస్తా - దిక్కుమాలి జనం ఏరుకొత్తగా ఈ దేశాన్ని ఏలేస్తా

సాయగన్ సాయగన్ సాయ గంగును నేనేరా హహహహహా

08.Saira Magada Sai Saisaira Magada Sai

08.సైరా మగాడ సై సైసైరా మగాడ సై

Singers: P Suseela

గాయకులు: పి సుశీల

Lyrics: Kosaraju Raghavaiah

రచన: కొసరాజు రాఘవయ్య

Music Director: Pendyala Nageswararao

సంగీత దర్శకులు: పెండ్యాల నాగేశ్వరరావు

సైరా మగాడ సై సైసైరా మగాడ సై

సైరా మగాడ సై . . సై సైరా మగాడ సై

నువ్ కోరమీసం మెలివేస్తే - కాలు దువ్వి కవ్విస్తా . . నే కాలు దువ్వి కవ్విస్తా

హెయ్ చిలిపి చూపులతో ఉలికిస్తే - తిక్క కాస్త వదిలిస్తా . . నీ తిక్క కాస్త వదిలిస్తా

అల్లాటప్ప దాన్ని కాను నీ అంతు చూసి పోతానురా . . వహ్వా వహ్వా

సైరా మగాడ సై . . సై సైరా మగాడ సై

పైటకొంగూ విసిరానంటే - నే పైటకొంగూ విసిరానంటే . . గమ్మత్తుగా చిత్తవ్వాలోయ్

చెయ్ మీద పడ్డది అంటే - నా చెయ్ మీదా పడ్డది అంటే . . ఒంటికి చెమటలు పట్టాలోయ్

ఎగిరి గంతు నే వేసానంటే . . ఎగిరి గంతు వేసానంటే నీ చిలిపి గుండె దిగజారాలోయ్ . . భళా భళా

సైరా మగాడ సై . . సై సైరా మగాడ సై

బాబులెందరినో చూశానోయ్ - అహ దుమ్ము దులిపి వదిలేశానోయ్

డూ డూ డూ బసవన్నల జేసి - ముక్కుకు తాడు పోశానోయ్ . . ముక్కుకు తాడు పోశానోయ్

గుట్టంతా పసికట్టానోయ్ - గుండెల్లో నిదురోతానోయ్ . . నీ గుండెల్లో నిదురోతానోయ్ . . శభాష్

సైరా మగాడ సై . . సై సైరా మగాడ సై



వేములవాడ భీమకవి


చిత్ర మాలిక

బాలకృష్ణ నటించిన రామకృష్ణ సినీ స్టూడియోస్ వారి

వేములవాడ భీమకవి

కథ-స్క్రీన్‌ప్లే: యన్.టి. రామారావు బి.ఎ. ● దర్శకత్వం: యోగానంద్




APTalkies.com
వేములవాడ భీమకవి



నేడే!
వేములవాడ
భీమకవి

ధన్యవాదాలు

రూపకల్పన

భీమేష్ చౌదరి కాచరగడ్ల (రఘు)

సహకారం

కిరణ్ కుమార్ బెస్త

మరియు

www.sakhiyaa.com

శ్రీ వేములవాడ భీమలింగేశ్వరస్వామి అధ్యయన కేంద్రం

బెల్డోణ (గ్రామము/పోస్ట్), చిప్పగిరి (మండలం), కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 518396

www.shribheemalingeswaraswamy.org

www.facebook.com/SBSDevastanams